# కళత్రబాధ

పెం క్కిల నాగాంజనేయులు

"ఆకాశవాణి... కేంద్రం... "అసూయ" నాటిక... రచన: శ్రీ డి. సుబ్బతాత" అంటూ రేడియో ప్రకటించేసరికి, అబ్బునాధం తాలూకు ప్రధానాంగం గిర్రునతిరిగిపోయి, వెంటనే అతని శరీరం కుర్చీలోంచి నేలమీదకు వాలిపోయింది— స్మృతి తప్పిపోయి.

ప్రక్కనేఉన్న అతని భార్య సుజాతకు గుండె పేలినంతపనయి, గావుకేకలెట్టి చుట్టుపక్కల వాళ్ళందర్నీ లేవగొట్టేసింది, అంతా ఎవరిశక్తి ననుసరించి వాళ్ళు పరుగునో, నడకనో, కుంటుకుంటూనో, తడుముకుంటూనో వచ్చేశారు! ఏమిటంటే ఏమిటన్నారు! అబ్బునాధాన్ని చూపించి బ్యారుమంటుందేగాని మరో సమాధానం చెప్పలేకపోయింది సుజాత. వాళ్ళకి పరిస్థితర్థమైంది. అందరూ తలా ఒక వైద్యుడుగా మారిపోయారు.

ఒకడతని చేతిలో ఇనపతాళం చెవి పెట్టాడు!

ఒకడు సోడాలట్టుకొచ్చేసి అతని గొంతులో కుక్కబోయాడు!

ఒకడు గ్లూకోజు డబ్బా పట్టుకొచ్చాడు!

ఒకడు ముఖాన నీళ్ళుకొట్టాడు!

మరోడు ఇంటోవున్న మంచినీళ్ళన్నీ అతనిమీదకు వంచేశాడు.

మూర్ఛరోగిమీద వంచినట్టు!

అబ్బునాధానికి మెల్లగా తెలివి వచ్చింది. కళ్ళుతెరిచి చుట్టూ చూశాడు. తీర్థప్రజ!

అంతా ఆనందంతో చప్పట్లు కొట్టి ఆఫ్రికన్‌డాన్సు చేశారు.

సుజాత ఆనందంగా "ఏమండీ!... నేనండీ" అంటూ సినిమా హీరోయిన్ పద్ధతిలో పలకరించింది.

ఇంతలో ఓ ముసలానిడ గభాల్న సుజాతని ఓ పక్కకినెట్టేసి, అతనినోట్లో గ్లూకోజునీళ్ళు పోసిన పాలసీసా పెట్టేసింది.

చిన్మయానందుడై అవన్నీ గడగడ తాగేసి, గర్రున తేన్చి, ఓవాల్న లేచి కూర్చున్నాడు.

ప్రశ్నలవర్షం కురిసింది..."ఏమిటయ్యా ది? ఏమైంది నీకు?" అంటూ.

అబ్బునాధం సిగ్గుపడుతూ "అబ్బె! ం లేదండీ! గభాల్న తలతిరిగింది; ందుకని కుర్చీలో కూర్చోడం ఎందు ని, నేలమీద పడుకున్నానన్నమాట" ని సమాధానమిచ్చాడు సన్నగా!

అంతా సుజాతకు తలాఒక గృహ ద్యమూ బోధించి "జాగ్రత్తగా గాస్కోమ్మా" మళ్ళీ పడిపోతే సందే ంచక మమ్మల్ని కేకెయ్" అంటూ ర్యంచెప్పి వెళ్ళిపోయారు.

సుజాత తన తక్షణకర్తవ్యంగా పురసం పొంగించి ఇచ్చి "అబ్బ! తకంగారుపెట్టారండీ! మంచి నాటిక నకుండా చేశారు" అంది నవ్వుతూ.

అబ్బునాధానికి ఒళ్లు మండిపోయింది. మిటీ ఆ మంచినాటిక? ఆ ఖరికి వ సుబ్బితాతిగాడు రాసిన చెత్త టిక కూడా వినాలి? మిత్రద్రోహి!... లత్తుకోరుగాడ్దె... భటాచోర్" అంటూ రేగాడు.

"అయితే ఆ రచయిత మీకు తెలుసాండీ?"

"తెలుసా ఏమిటే నీ బొంద! వాడూ నేనూ కలిసి ఇంటర్మీడియేట్ ఒకే రూంలో ఉండి చదువుకున్నాం! హె!"

"ఉహూ; అయితే మీ ఆప్తమిత్రుడన్నమాట!" అంటూ ఆశ్చర్యం ప్రకటించింది సుజాత.

"ఎవడే ఆప్తమిత్రుడు!— ఇంకోసారి ఆ కూత కూశావంటే నీ వీపు విమానం మోతెత్తుతుంది! ఫూల్! ఇడియట్" శృతి పెంచాడు.


"హయ్యో! బాగానేఉంది సోకు... అయినా నాకెందుకొచ్చింది వెధవపీడ" అంటూ నోరుమూసుకుంది సుజాత.

అబ్బునాధం ఓ పది నిముషాలపాటు సుబ్బుతాతనూ బండబూతులు కూశాడు. ఉక్రోషంపెరిగి కన్నీళ్ళుకూడా కార్చేశాడు, అయినా కసి తీరలేదు.

సుజాతవైపు తిరిగి "చూశావా సుజ్జీ! వాడెంత కుళ్ళుబోతువెధవో! వాడూ నేనూ కలిసి ఒకేగదిలో వుండి చదువుకునే రోజుల్లో "నీ" "నా" అనే భేదం లేకుండా కష్టసుఖాలన్నీ సమానంగా పంచుకుని అనుభవించేవాళ్ళం. నీకు తెలుసో తెలియదో—"

"నాకేంతెలుసండీ నా బొంద" అంది సుజాత అతనమాటుకు అడ్డొస్తూ.

"అవున్లే! నీ బొంద! నీకేంతెలుసు— అప్పుడు నువ్వు చిన్నబొందవయ్యో!



అయినా నా బొంద— అప్పటికి మన ళ్ళి కాలేదుగా – అప్పుడూ— వాడు ఉ ‌షముంటే నేనూ ఉండేవాణ్ణి. వా కి జ్వరమొచ్చి మూల్గుతూ మూసిన న్ను తెరవకుండా పడుంటే, చంకలో ల్లి పాయ ముక్కలు పెట్టుకుని, జ్వ ం తెప్పించుకుని మూల్గుతూ మూసిన న్ను తెరవకుండా నేనూ పడుండేవాణ్ణి! ాడి జ్వరం తగ్గేవరకూ నేను ఉల్లి ము లు తీసేవాణ్ణే కాదు. ఒకళ్ళకొకళ్ళం ప్ర ణా నికి ప్రాణంగా మానానికి మా గా ఉండేవాళ్ళం. అసలు ఓనాడు మా ఇష్టదైవమైన అంజనేయస్వామి ుటు లాగే మెలుగుకుంటామని ప్రమ ణం కూడా చేశాం. కాని ఏంలాభం ఆ చచ్చినాడికి దేవుడన్నా కూడా భ యం లేకుండా పోయింది" అంటూ మళ్లీ ంటు తడి పెట్టాడబ్బునాథం.

సుజాతకి అతన్నిచూస్తే జాలి, ‌ ్వా కలిగాయి.

"అయితే ఏమిటండీ మీ బా ?" అంటూ ప్రశ్నించింది.

ఏమిటేమిటె నీ మొహం… వెన ికో సారి ఇలాగే తగుదునమ్మా అంటూ ఓ రచనచేసి కేవలం తనొక్కడి పేరు ఓ పత్రికలో అచ్చేయించుకుని మా ్ర మా ణానికి భంగం కలిగించి, మా మా నత్వం నాశనంచేశాడు. నాకు ్రు మంది. దాంతో నేనుకూడా ్రషి చచ్చేంతచేసి, నా పేర ఓ రచన ొదే పత్రికలో, అచ్చేయించుకుని వాడిగ గం తక్కున కుదిర్చాను. అప్పుడేగా ళ్ళీ మా ఇద్దరి మధ్యా మళ్ళీ సమా ్వం ఏర్పడింది." అంటూ తన గొప్ప నం భార్యముందు వెళ్ళబోస్తున్నాడు.

తన భర్త రచనకూడా చేస్తాడని తొలిసారిగా విన్న సుజాత గభాల్న ఆశ్చర్యపడి, ఆదరిమిలా గర్వపడి "ఎప్పుడూ చెప్ప నేలేదేమండ్కి. మీయమ్మ కడుపు బంగారంగానూ, ఏదీ! ఒక్క సారి చూపించరు!" అంటూ ప్రాధేయం కూడా పడిపోయింది.

"అదీ… పెట్టిలో ఎక్కడో బట్టలడుగున భద్రంగాదాచాలే! తర్వాత చూపిస్తాను" అన్నా డబ్బునాథం తనకిప్పుడు తీరిక లేనంత విసురుగా.


సుజాతకు వెంటనే పెట్టెలన్నీ వెదకా లనిపించిందిగాని, గర్భిణికావడంవల్ల మళ్ళీ బద్ధకించింది. కించీ,

"ఇంతకీ మీ మిత్రుడేం చేస్తున్నా డండీ!" అనడిగింది.

"వాడా! ఉద్ధరిస్తున్నాడు. ఆంధ్రా యూనివర్శిటీవారిని … బి. ఎ. ఆనర్సు చదువుతున్నాడట బోడివెధవ." అన్నాడు మళ్లీకోప పడిపోతూ.

"ఓహెూ! అదీ అంత చదువుతున్నాడు గాబట్టే రేడియో నాటిక రాయగల్గాడు, మీరేమో ఇంటర్మీడీయట్‌తోనే ఆపేశా రయ్యే! మీ కన్నా అతనికి తెలివితేట లెక్కువుంటాయిగదూమరి" అంది సుజాత అమాయకంగా.

"ఎందుకే వాడి తెలివితేటలు! సాటి మిత్రుణ్ణి మోసంచెయ్యడానికా! చేసుకున్న ప్రమాణాలు నాశనం చెయ్యడానికా…" చేస్తాడు … చేస్తాడు…వీడి సంగతేమిటో



పెండ్యాల నాగాంజనేయులు

కనుక్కుంటాను. తిత్తి తీసేస్తాను" శివం తొక్కసాగాడు,

"మీకెందుకండీ ఈ పూనకం! అర్థం పర్థంలేకుండా" అంది సుజాత.

అబ్బునాథానికి సుజాతమీద కోప మొచ్చింది.

"అసలు నీకెందుకే ఈ గొడవ! నోర్మూసుకుపడుండు" అంటూ లేచాడు.

సుజాత నోర్మూసుకుంది.

అబ్బునాథం సుబ్బతాతని తిట్టుకో సాగాడు…

ఓ పావుగంట తిట్టేసరికి అతనిదగ్గర తిట్లూ అయిపోయాయి.

అందువల్ల అతణ్ణి కొట్టాలనే ఊహ కలిగింది! "ఎల్లాకొట్టాలి" అని ఆలోచిస్తూ నిద్రపోయాడు…

* * *

సుబ్బతాత కాలేజీ వదలగానే గబ గబారూముకుచేరుకున్నాడుగుమ్మంలోనే కూర్చున్నాడుఅబ్బునాథం. సుబ్బతాతకు మిత్రుణ్ణి చూడగానే బహు సంతోష మైంది. "హల్లో అబ్బిగా! ఎప్పుడూ రావడం" అంటూ పలకరించాడు.

"ఇప్పుడే!" అన్నాడబ్బునాథం ముక్త సరిగా…

సుబ్బతాత రూము తలుపు తెరచి లోపలికి ప్రవేశిస్తూ "రారా!" అంటూ ఆహ్వానించాడు.


లోపలికి కాలుపెట్టూనే "యేరా సుబ్బిగా! అసలు మనిషివేనా! మాన వత్వం నీలోఉందా! నీతి నియమా లున్నాయా! ఉచ్చనీచాలతో నిమిత్తం ఉందా నీకు!" అంటూ నిగ్గదీశాడు అబ్బు నాథం.

సుబ్బతాతకేమీఅర్థంకాలేదు. నిలబడి పోయాడు మాట్లాకుండా.

"మాట్లాడవేరా! పీపాలో శవం" అంటూ అరిచాడు అబ్బునాథం.

సుబ్బతాతకి నవ్వొచ్చింది.

"యేమిటూ నీ ఎగురుడు! 'చీర విడి చిన వీరవనితలా!" ఊర్కే లొడలొడమని వుల్లపెరుగులా వాగక అసలు విషయం చెప్పు" అన్నాడు.



"నువ్వు రాతిగుండె కలవాడివి. శిలా విగ్రహానివి"—అబ్బునాధం.

"అయితే నువ్వు కాంస్య విగ్రహానివిలే పొయింటుకిరా"—సుబ్బతాత.

"నీ డొక్క చించి డోలుగట్టి ఝుంపె తాళం వాయిస్తా"—అబ్బునాధం.

"అసలు పల్లవేమిటో, రాగమేమిటో చెప్పి, తర్వాత తాళం సంగతేద్వరా నిలయ విధ్వంసుడా !"—సుబ్బతాత.

ఒక్కక్షణం తీవ్రంగా సుబ్బతాత వంక చూసి "ఒరేయ్! నీకు దేవుడంటే నమ్మక ముందిగా! ఆస్థికుడివేగా !" అన్నాడు అబ్బునాధం.

"అహా నేను అక్షరాలా శుద్ధ ఆస్థికుణ్ణే అయితే" అన్నాడు సుబ్బతాత

"ఛత్ ! అసత్య హరిశ్చంద్రుడా! మేక మొహం తోడేలు వెధవా ! ఇంత పచ్చి అబద్దాలాడుతున్నందుకు నీ అంతః కరణ నిన్ను శూలాలతో పొడవడం లేదట్రా ! పెట్రోలుపోసి అంటించడం లేదట్రా! గండ్ర గొడ్డళ్ళతో పేళ్ళయ్యడం లేదట్రా ! సలసలా కాగే నూనెలో తిరగమోతెయ్యడం లేదట్రా ! భరత నాట్యం మొదలెట్టాడు అబ్బునాధం.

"లేదు లేదు ! త్రికరణశుద్ధిగా చెప్తున్నాను. ఇది పచ్చి నిజం" అన్నాడు సుబ్బతాత గంభీరంగా.

"అయితే మనిద్దరం కలిసి చదువుకునే రోజుల్లో శ్రీ ఆంజనేయ స్వామివారి ఎదటు జాయింటుగాచేసిన ప్రమాణం గుర్తుందా !"

"ఆఁ! ఆ ప్రమాణం రాసిన కాగితం కూడా ఇంకా నా దగ్గరే ఉంది."

"మరి రేడియోలో "అసూయ" అనే నాటిక నీ ఒక్కడి పేరుతో రచించి ప్రసారం చేయించుకోవడంలో నీ ద్దేశ్యం !"

"హెూర్నీ! హఁడా !" అంటూ వెర్రిగా వ్వసాగాడు సుబ్బతాత.

నవ్వు పెరిగినకొద్దీ అబ్బునాధానికి ళ్ళల్లో నీళ్లెక్కువై పోయాయి. ఉక్రో ం ఇంకా పెరిగింది.

"నోర్మూయ్! అడిగినదానికి జవాబు ప్పు" రూము టాపు లేచిపోయేలా రిచాడబ్బునాధం.

సుబ్బతాత తాపీగా లేచాడు.

"మైడియర్ ఫ్రెండ్ అబ్బునాధ్ ండ్ కంట్రీమన్—ఈ విషయంలో నిన్న న ప్రమాణ కాగితం శ్రద్ధగా చదువు మని హెచ్చరిస్తూ. మన ప్రమాణపు డువు "ఎంతవరకు. అనేది తెలుసుకుని ాట్లాడవలసిందిగా తమ ఘనమును ార్చి మిక్కిలి ప్రార్ధిస్తున్నాను" న్నాడు హేళనగా—తాపీగా.

"ఆ ప్రమాణపు గడువుకూడా నువ్వే న్నవించుకోరా అమ్మమ్మ" అన్నాడబ్బు ధం అంతకన్నా హేళనగా,

"ఎంతవరకా ! ఇంటర్మీడియేట్ అనే ాగరాన్ని మధించేవరకే - కావాలంటే ాడు"అని గబగబా పెట్టెతెరిచి, అడుగు ంచి ఓ కాగితం పట్టుకొచ్చాడు బ్బతాత.

అబ్బునాధం కాగితంలాక్కుని చది డు-" స్వామీ మేమిద్దరం ఈ రూము నే ఉండి. వచ్చే ఒడిదుడుకుల్నీ, ాగే కష్టనుఖాల్నీ, పొందే సంతోషాల్నీ ానంగా పంచుకుంటూ ప్రాణానికి ణమై, మానానికి మానమై, దేహానికి హమై, మనసులో మనసై, వీడే నేనై నే వీడై, ఈ ఇంటర్మీడియేట్ అనే గరాన్ని మధిస్తామని నీ ఎదట మాణం చేస్తున్నాం! మమ్మల్నాశీర్వ చు తండ్రీ !"

అబ్బునాధం నోరు పడిపోయింది. ంగుడ్లడ్డిపోయాయి.

"ప్రమాణాన్ని సరిగ్గా పాటించింది న్వా! నేనా ! ఇప్పుడు చెప్పు- అమ్మమ్మ ఎవరు! నాయనమ్మ ఎవరు !" అటూ అబ్బునాధం చెవి పట్టుకున్నాడు సుబ్బతాత.

అబ్బునాధం నడుం విరిగిన పాములా అయిపోయాడు. తగ్గుస్థాయితో "నిజమే బ్రదర్ ! నేనే అమ్మమ్మను. నువ్వేనాయ నమ్మవు" అంటూ ఒప్పేసుకున్నాడు.

సుబ్బతాతకు మరింత పట్టుచిక్కింది. "ఔనా ! పైగా నువ్వు ఇంటరు ఫేల య్యావు. నేను ప్యాసయ్యాను. మరి మన సమానత్వం అప్పుడే చచ్చిందా! కాదా !" అన్నాడు గట్టిగా.

"ఔనురా! అప్పుడే స్వర్గస్తురాలైంది" అనాడబ్బునాధం.

'అదీ కాకుండా - నువ్వు పెళ్ళి చేసుకున్నావు- నేను కోలేదు. నువ్వు చదువుకోడఁ లేదు. నేను కుంటున్నాను. ఇన్ని విధాల మన సమానత్వం సమసిపోయినప్పుడు నేను నా పేరుతో మాత్రమే రెడియోనాటిక రాసుకుంటే తప్పేమిటి ! చెప్పు" అన్నాడు తన ఎడమ అరచేతిలో కుడి పిడికిలి బిగించి గుద్దుతూ "తప్పేం లేదురా, నన్ను క్షమించరా బ్రదర్"

"అలా దారికిరారా సిస్టర్"

"వచ్చేశా బ్రదర్ !... కాని, నా దొక్క చిన్నకోరిక !"

"ఏమిట్రా ! మళ్ళీ !"

"నా కూ్కడా ఓ రేడియో నాటిక రాసిపెట్టు- నా పేర!"

"చచ్చాంపో ! నీ కింకా అదో కోరి కుందా ? - సరే కానీ - తప్పుతుందా !" అన్నాడు సుబ్బతాత.

"మరి మొదలెట్టురా !" అంటూ అతని గడ్డం పట్టుకున్నాడు అబ్బునాధం.

"ఇప్పటి కిప్పుడేం రాయనురా నీ తలకాయ్ !- నువ్వు మీ ఊరెళ్ళిపో ! తర్వాత పోస్టులో పంపిస్తాను"

"అమ్మో ! అదేం కుదర్దు! నువ్వు రాసిచ్చేవరకూ నేనిక్కణ్నుంచికదల్ను నేను నీకేం భారంగా ఉండనులే" అన్నాడబ్బునాధం.

"ఛఛ ! అదేం మాటరా ! - సరేలే పద ! ముందు కాఫీ తాగొద్దాం" అన్నాడు సుబ్బతాత.

ఇద్దరూ బయటికి నడిచారు.

* * *

సుజాతను పురిటికి తీసికెళ్ళేందుకు



ఆమె తల్లీ, అన్నగారూ వచ్చారు నూడిదలతో ...

అబ్బునాథం ఇంకా విశాఖపట్నం నుంచి తిరిగి రాలేదు. ఉత్తరం మాత్రం వచ్చింది. తను కులాసాగా ఉన్నట్టూ - రావడానికి మరో వారం రోజులు కావచ్చు అని-

బావమరిది అబ్బునాథంపేర ఉత్తరం రాశాడు సుజాతను పురిటికి ఫలానా నాడు తీసికెళ్ళిపోతున్నట్టూ... ఇంటి తాళంచెవి ఇంటివారికిస్తున్నట్టూ -

ప్రయాణం రోజున సుజాత తన బట్టలు సర్దుకుంటూ, ఓ పెట్టె అడుగున ఉన్న ఒక వారపత్రిక చూసింది. ఉబలాటపడి తన భర్త రచన కోసం వెదికింది. ఎక్కడా కనబడలేదు. మళ్ళీ మొదటికి వచ్చి చూసింది. ఎర్రసిరాతో అండర్ లైన్ చేసిన "అబ్బునాథం" అనే పేరు కనబడింది. అది ఉత్తరాల శీర్షికలో అబ్బునాథం రాసిన ఒక ఉత్తరం మాత్రమే !!

పొట్ట చెక్కలయ్యేట్టు తను నవ్వుకొని, దాన్ని తల్లి, అన్నలకు ప్రదర్శించి, వాళ్ళనుకూడా కడుపుబ్బ నవ్వించింది.

నవ్వులైపోయాక, భోజనాలు చేసి వాళ్ళంతా వూరెళ్ళిపోయారు.

♦ ♦ ♦

విశాఖపట్నంలో పని పూర్తి చేసుకుని తిరిగొచ్చాడు అబ్బునాథం.

రెండు నెలల్లోపలే రేడియో వారి నుంచి రెండు కాగితాలొచ్చాయి. ఒకటి నాటిక ప్రసారం చేయడానికి ఒప్పుకుంటున్నట్లు- రెండు ఎగ్రిమెంటు ఫారమూ- అబ్బునాథం వాటిని నాలుగురోజులపాటు తనదగ్గరే వుంచుకుని, ఇంటికొచ్చిన వాళ్ళందరికీ ప్రదర్శించి, రేడియోనాటిక రచించడంలో గల కష్టసుఖాలు, ఇబ్బందులూ వగైరాలు కాఫీలిచ్చి మరీ వివరించాడు. రానివాళ్ళ ఇళ్ళకెళ్ళి కాఫీ ఇచ్చినా ఇవ్వకపోయినా కూడా వాటిని ప్రదర్శించి వివరించి వచ్చాడు.

ఆ తర్వాతే ఎగ్రిమెంటు పూర్తి చేసి పంపాడు.

నాటిక ప్రసారమయ్యే గడువు ఇంకా పదిరోజు లుందనగా. ఆకాశవాణి కార్యక్రమాలు ప్రకటించే "వాణి"ని పాతిక కాపీలు కొనేశాడు. ఖర్చులకు లోభించకుండా - ప్రతి కాపీలోనూ తన నాటిక వివరాలున్నచోట ఎర్రసిరాతో గుర్తించేసి, ఒకటి తన పెట్టె పెట్టుకుని, ఒకటి అత్తారింటికి పంపించి, మిగతావి చుట్టాలకీ, పక్కాలకీ, మిత్రులకీ, పరిచయస్తులకీ పంపేశారు పోస్టులో. అదీ చాలక ప్రతివాడికీ ఉత్తరాలు రాశాడు పేరుపేరునా. వాళ్ళందర్నీ ఆ నాటిక వినమని కోరాడు. వారి వారి అభిప్రాయాలు వ్రాయమని ప్రార్థించాడు. ఇంకా మంచి నాటికలు వ్రాయడానికి సూచన లర్థించాడు. తనకేగాకుండా ఆకాశవాణి వారిక్కూడా రాస్తే తనకు తగిన ప్రోత్సాహం లభిస్తుందన్నాడు. "భవదీయుడు - అబ్బునాథం" అనికూడా సంతకాలు పెట్టేశాడు. భార్యకు స్పెషల్ ఉత్తరం రాశాడీ విషయంలో.

నాటిక ప్రసారమయ్యేదినం వచ్చింది. ఆ రోజు అబ్బునాథానికి జ్వరంతగిలింది. అయినా ఆ రోజే అతనికి మహా ఉత్సవదినం. ఆ రోజురాత్రి 8-30 గంటలకి శుభముహూర్తమ్ !

సాయంత్రం ఆరు గంటల్నుంచీ గాలితోకూడిన వర్షం ఆరంభమైంది - నెమ్మదిగా ఉరుములూ, మెరుపులూ కూడా కలిసి భయంకరంగా తయారైంది.

తలకు మఫ్లర్ చుట్టుకుని, 7 గంటల్నుంచే ఎంతో ఓపిక తెచ్చుకుని రేడియో పెట్టుక్కూచున్నాడు అబ్బునాథం. 8-25 గంటలయింది. అబ్బునాథాని కాత్రం ఎక్కువైంది. "ఈ అయిదు నిముషాలు గడిస్తే మన పేరు రేడియోలో వినిపిస్తుంది. మన నాటిక ప్రసారమవుతుంది. సకలాంధ్రులు విని తన్మయులవుతారు" అనుకోసాగాడు.

8-29 గంటలయింది.

ఎక్కడో పెద్ద ఉరుమురిమింది- పిడుగు కూడా పడివుండవచ్చు -

గాలి రెట్టింపువేగంతో వీచింది,

లైట్లన్నీ ఆరిపోయాయి. రేడియో నోర్మూసుకుంది.

"హా ! హతవిధీ" అని పడిపోబోయాడు అబ్బునాథం.

మరో పదినిముషా లెదురుచూసినా లైట్లు వెలగలేదు.

వీధి తలుపు కొద్దిగా తెరిచిచూశాడు. కటిక చీకటి ! ఎక్కడా దీపాలు వెలుగుతున్న జాడలేదు.

గాలి వూపెక్కువైంది.

ఢడాల్న తలుపుమూసి "హుఁ! ఖర్మ" అనుకుంటూ మంచానికడ్డం పడ్డాడు.

తెల్లార్లూ కలత నిద్రే !

మర్నాడంతా అబ్బునాథానికి జ్వరంగానే ఉంది. బయట వర్షం కురుస్తూనే ఉంది. అందువల్ల వీధికెళ్ళి తన నాటికను గురించిన వివరాలు సేకరించలేక పోయాడు, ఎవ్వరూ తన ఇంటికి రాలేదుకూడా !

నాలుగోనాడు వర్షం తెరిపిచ్చింది. అబ్బునాథం జ్వరంకూడా నార్మల్‌కి వచ్చేసింది. కాస్త కాఫీ కాచుకు తాగి ఈజీ చెయిర్లో కూచున్నాడు. ఉదయం పది గంటల ప్రాంతాల పోస్టు వచ్చింది.

అతని పేరప ధ్నాలుగు త్తరా లొచ్చాయి. ఒక్కోటీ జాగర్తగా చదివాడు. ఒక ఉత్తరంలో "నేను వినలేకపోయాను పన్నుండడంవల్ల" అని వుంది. రెండుత్తరాల్లో కరెంటు లేనికారణంగా వినేభాగ్యం కలగలేదు. అని వుంది. మిగతా 11 ఉత్తరాల్లోనూ అతని నాటిక మంచి పొగడ్తలందుకుంది. అన్నీ అభినందనలే! ఇలాగే ఇకమీదకూడా మంచి మంచి నాటికలు రాస్తాడని వాళ్ళంతా ఆశించారు.

ఈ ఉత్తరాలు అతనికి ఏనుగంత సత్తువనిచ్చాయి. కాని తను వినలేకపోయాడు. అదే అతని బాధ!

మధ్యాహ్నం 12 గంటల పోస్టులో భార్య దగ్గర్నుంచి ఉత్తరం వచ్చింది. అంతా కులాసాయేనట! ఇంకా పురుడు రాలేదట - అతని నాటిక ఇంటో అందరూ ఎంతో శ్రద్ధగా నోరెత్తకుండా విన్నారట. అంతా అత్యద్భుతంగా ఉందన్నారుట. తన అభిప్రాయంకూడా అదేనట!-

తనపేరూ, నాటికా వినలేకపోయినందుకు అతనిబాధ మరింత తీవ్రమైంది.

సాయంత్రం నాల్గుగంటలకు సుబ్బతాత దగ్గర్నుంచి ఉతరం వచ్చింది.

"మిత్రుడు అబ్బునాథానికి!

సుబ్బతాత వ్రాయునది. నిన్నరాత్రి నీ నాటిక విందామని శ్రద్ధగా రేడియో ముందు కూర్చున్నాను. కాని రేడియో వారు 'అనివార్య కారణాలవల్ల ప్రకటించిన కార్యక్రమం వాయిదా వేయవలసి వచ్చినందుకు చింతిస్తున్నాం. ప్రస్తుతం విఖ్యాత అమెరికన్ రేడియో రచయిత ఇమాన్యుయేల్ బొహార్ట్‌గారు "రేడియో నాటికలు రాయడం ఎలా" అనే విషయం మీద ప్రసంగిస్తారు" అని ప్రకటించేసరికి నీరుగారిపోయాను. సరే! ఏంచేస్తాం!- అధైర్యపడకు. మళ్ళీ మరోతేదీ నిర్ణయిస్తారులే!"

ఇలా
నీ మిత్రుడు
సుబ్బతాత-

అబ్బునాథానికింకా అయోమయం!- ఇందులో నిజం చెప్పిందెవరు! అబద్ధం చెప్పిందెవరు! అని -

మర్నాడు సుబ్బతాత రాసిన విధంగానే ప్రకటించిన తేదీకి నాటిక ప్రసారం చెయ్యలేక పోయినందుకు తమ చింతలను తెలియజేస్తూ మరోతేదీ నిర్ణయించామని ఉత్తరం రాశారు రేడియోవారు.

అబ్బునాథానికి నిజం అర్థమైంది.

ఎవ్వరికీ తన నాటికవినే కుతూహలం లేదనీ, విన్నామని అబద్ధాలుచెప్పి పొగిడారనీ-అఖరికి అగ్నిసాక్షిగా పెళ్లాడిన తన భార్యకుకూడా తనమీద అంతేవిలువుందనీను -

ఇదే అతని కొత్తబాధ.

●●●

